# ఎస్సైగా పదోన్నతి పొందిన ఏఎస్ఐ మల్లేశంకి సత్కారం



గంగాధర మే 30(పిసిడబ్ల్యూ న్యూస్): కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ని గంగాధర పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ( ఏ ఎస్ ఐ )గా విధులు నిర్వహిస్తున్న శ్రీ మొగిలి మల్లేశం కి సబ్ ఇన్‌స్పెక్టర్ ( ఎస్ ఐ )గా పదోన్నతి లభించడంతో పాటు సిరిసిల్లకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీ వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీ మొగిలి మల్లేశం సేవలను కొనియాడుతూ, ఆయన క్రమశిక్షణ, విధి నిర్వహణలో చూపిన నిబద్ధతను ప్రశంసించారు. పదోన్నతి పొందిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, సిరిసిల్లలో కొత్త బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. శ్రీ మొగిలి మల్లేశం మాట్లాడుతూ, తన సేవాకాలంలో సహకరించిన ఉన్నతాధికారులు, సహచర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. గంగాధర పోలీస్ స్టేషన్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవం





గంగాధర మే 30(పిసిడబ్ల్యూ న్యూస్): కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈ రోజు ఉదయం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమము నర్సింహుల పల్లె గ్రామ పంచాయతీ కార్యాలయం లో శ్రీయుత గ్రామ సర్పంచి రాచమళ్ళ రవి అధ్యక్షతనలో నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఆర్ ఐ రజనీకాంత్ రెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్త, పంచాయతీ సెక్రెటరీ, మండల అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు ప్రవీణ్, శ్రీనివాస్,గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు... ఇట్టి కార్యమమును ఉద్దేశించి తీఅ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 17 ప్రకారం అంటరాని తనం అనేది పూర్తిగా నిషేదించడం మరియు నిర్మూలించడం జరిగినదని, సమాజంలో పౌరులు అందరూ సమానమేనని, స్వేచ్ఛ, సౌభ్రాత్రుత్వంతో అందరూ కలసి మెలసి జీవించాలని, పౌరులందరూ చట్టాల పట్ల అవగాహన పెంచుకొని నడుచుకోవాలని, హోటల్ లో రెండు గ్లాసుల విదానంగాని, గుడిలోనికి ప్రవేశ విషయములో ఎవరిపైన వివక్ష చూపవద్దని అలా ఎవరైనా ప్రవర్తిస్తే చట్ట రీత్యా నేరమని అందుకు బాద్యులు అవడమే గాక చట్ట ప్రకారం శిక్షకు గురి అవుతారని తెలియపరచ్చినారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**- నిర్వహించిన కాంగ్రెస్ మైనారిటీ నాయకులు..**





**కరీంనగర్ టౌన్ మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):** పేద ప్రజల ఆశాజ్యోతి, బడుగు బలహీన వర్గాల నాయకుడు, ఐటీ, ఇండస్ట్రీస్ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం ఛైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో నగరంలోని కరీముల్లా షా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలో పూల చాదర్ సమర్పించి, మంత్రి శ్రీధర్ బాబు ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక దుఆ చేశారు. అనంతరం భక్తులకు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ గవర్నమెంట్ విప్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హాజరయ్యారు. అనంతరం మహమ్మద్ తాజోద్దీన్ మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు ప్రజా సేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భవిష్యత్తులో మరిన్ని కీలక పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అలాగే కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో మరింత బలోపేతం చేసి, రాబోయే సంవత్సరాల్లో కూడా ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగేందుకు కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు లభించేలా మంత్రి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నేహాల్ అహ్మద్, ఎండీ కలీమొద్దీన్, లయీక్ ఖాద్రీ, ఎండీ చాంద్, సుంకరి గణపతి, రాజ్‌కుమార్, జమీలొద్దీన్, షాహీన్ షా, హనీఫ్ అహ్మద్, బషీర్, అబ్దుల్ బారి, షబానా, మహమ్మద్ ఆరిఫ్ ఖాన్, జాఫర్, అజీమ్, ఫజల్ పాషా, ఎండీ సలీం, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గంగాధర మినీ జీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా విక్రమ్ వైల్డ్ ఫైర్స్ రెండవ బహుమతి ఠాగూర్ కింగ్స్

**గంగాధర మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల కేంద్రంలో గత పదిరోజుల నుండి జరుగుతున్న గొంటి బాలయ్య స్మారకార్థం క్రికెట్ పోటీల్లో 8 జట్లు పాల్గొన్నాయి. అందులో భాగంగా ఫైనల్ మ్యాచ్ కు చేరుకున్న రెండు జట్లు ఫైనల్ చేరుకోగా విక్రమ్ వైల్డ్ ఫైర్స్ మొదటి బహుమతి పదివేల రూపాయలు మరియు ట్రోఫీ కైవసం చేసుకున్నారు. రెండోవ బహుమతి ఠాగూర్ కింగ్స్ ఐదువేలు రూపాయలు ట్రోఫీ కైవసం చేసుకోగా,మూడవ స్థానంలో ఎకెఎం ట్రోఫీ కైవసం చేసుకుంది. నాల్గోవ బహుమతి సతీష్ టైటాన్స్ ట్రోఫీ కైవసం చేసుకుంది. ముఖ్య అతిథిగా గంగాధర పడాల రాజన్న భాగ్యలక్ష్మి పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న క్రీడాకారులకు అభినందనలు. గంగాధర మండలం లో పాల్గొన్న



క్రీడాకారులకు కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయిలో ఎదగాలి అని కోరుకుంటున్నాము. గంగాధర మండల కేంద్రంలో కష్టపడి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న గంగాధర క్రికెట్ అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు.



టోర్నమెంట్ కు సహకరించిన దూలం సందీప్ ,సుంకె దీక్షిత్ ,మల్యాల వినయ్ సాగర్ ,గౌతమ్ బూర్గుపల్లి,ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకుడు బి ఆర్ ఎస్ పార్టీ ఠాగూర్, వార్డు మెంబర్ గొంటి సంజీవ్,వేణు, తిరుపతి,అనిల్, విజయ్,శ్రీను, శ్రీహరి,డీజే సురేష్,ఉప్పి,వివేక్,నరేష్,దీపక్,విక్రమ్, బాహుపేట జొన్నల మహేందర్ పాల్గొన్నారు.

# ఖమ్మంలో మెరిసిన “లాడియా“ డైమండ్ ప్రపంచం

**ప్రత్యేక ఆఫర్లు, అందుబాటు ధరల్లో నాణ్యమైన డైమండ్ ఆభరణాలు**

**లాడియా డైరెక్టర్ అఖిల్ వేములూరి**

**భారతదేశపు అతిపెద్ద ల్యాబ్-గ్రోన్ డైమండ్ జ్యువెలరీ బ్రాండ్ ఏడో షోరూమ్ ఘన ప్రారంభం**






**ఖమ్మం ప్రతినిధి, మే 30 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారతదేశపు అతిపెద్ద ల్యాబ్-గ్రోన్ డైమండ్ జ్యువెలరీ బ్రాండ్ ద్వారా ప్రత్యేక ఆఫర్లతో అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన నాణ్యమైన డైమండ్ ఆభరణాలను అందుబాటు ధరలలోకి తీసుకొచ్చినట్లు లాడియా డైరెక్టర్ అఖిల్ వేములూరి అన్నారు. ప్రముఖ సినీ నటి నేహాశెట్టి చేతుల మీదుగా శనివారం జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నగరానికి చెందిన వ్యాపారవేత్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కొత్త కలెక్షన్లను ఆసక్తిగా వీక్షించారు. ఖమ్మం నగరంలో ప్రారంభోత్సవ వేడుకలు సందడి సందడిగా సాగాయి. డైమండ్ ఆభరణాలు అనేవి కేవలం ధనవంతులకే పరిమితమనే భావనను చెరిపేస్తూ, “డైమండ్స్ అందరికీ” అనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన లాడియా ల్యాబ్-గ్రోన్ డైమండ్ జ్యువెలరీ సంస్థ ఖమ్మంలో తన ఏడో షోరూమ్‌ను శనివారం ఘనంగా ప్రారంభించింది. ఈ సందర్భంగా లాడియా డైరెక్టర్ అఖిల్ వేములూరి మాట్లాడుతూ.. భారతదేశంలో ల్యాబ్-గ్రోన్ డైమండ్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, వినూత్నత, నాణ్యత, విశ్వసనీయతతో ఈ రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడమే తమ లక్ష్యమని తెలిపారు. తెలంగాణలో ప్రముఖ వాణిజ్య కేంద్రంగా ఎదుగుతున్న ఖమ్మంలో తమ ఏడో షోరూమ్‌ను ప్రారంభించడం గర్వకారణమని పేర్కొన్నారు. ల్యాబ్-గ్రోన్ డైమండ్లు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రయోగశాలల్లో రూపొందించబడతాయన్నారు. సహజ వజ్రాల మాదిరిగానే మెరుపు, నాణ్యత, ఆప్టికల్ లక్షణాలు కలిగి ఉండటంతో పాటు అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం గ్రేడింగ్ చేయబడతాయన్నారు. అందువల్ల



వినియోగదారులు నాణ్యత విషయంలో పూర్తి విశ్వాసంతో కొనుగోలు చేయవచ్చని సంస్థ వెల్లడించింది. లాడియాలో సంప్రదాయం, ఆధునికత కలబోసిన విభిన్న డిజైన్లలో హారాలు, నెక్లెస్‌లు, గాజులు, పెండెంట్లు, బ్రేస్‌లెట్లు, చెవిపోగులు, జుంకాలు, ఉంగరాలు, వడ్డాణాలు, ప్రత్యేక పోల్కీ కలెక్షన్లు అందుబాటులో ఉన్నాయి. వివాహాలు, నిశ్చితార్థాలు, కుటుంబ వేడుకలు, ప్రత్యేక సందర్భాలకు తగినట్లుగా విస్తృత శ్రేణి డిజైన్లను తమ సంస్థ అందిస్తోందన్నారు. వినియోగదారుల అభిరుచులకు ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక కస్టమైజేషన్ సదుపాయాన్ని కూడా లాడియా కల్పిస్తోందన్నారు. తమకు నచ్చిన డిజైన్‌ను స్వయంగా ఎంపిక చేసుకుని, ఆభరణం రూపకల్పనలో ప్రతి దశలో భాగస్వామ్యం అయ్యే అవకాశం కల్పించడం ‘లాడియా‘ విశేషం అన్నారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన



ఐజిఐ ధృవీకరణ పత్రాలతో డైమండ్ల నాణ్యతకు హామీ ఇస్తోందన్నారు. అదనంగా, 24 క్యారెట్ల పాత బంగారంపై ఫుల్ వాల్యూ గోల్డ్ ఎక్స్చేంజ్ సదుపాయాన్ని అందిస్తూ వినియోగదారులకు మరింత ప్రయోజనం కల్పిస్తోందన్నారు. పాత బంగారాన్ని ఇచ్చి కొత్త డిజైన్ల డైమండ్ జ్యువెలరీని పొందే అవకాశం ఉండటంతో ఈ పథకానికి మంచి స్పందన లభిస్తోందన్నారు. ప్రతి క్యారెట్ డైమండ్ ధర రూ. 24,999 నుంచి ప్రారంభమవుతుండటంతో మధ్యతరగతి కుటుంబాలు సైతం డైమండ్ ఆభరణాలను సొంతం చేసుకునే అవకాశం కలుగుతోందన్నారు. మే 30 నుంచి జూన్ 14 వరకుసాలిటైర్ డైమండ్స్‌పై ఫ్లాట్ 25శాతం డిస్కౌంట్, డైమండ్స్, మేకింగ్ ఛార్జీలపై ఫ్లాట్ 15శాతం డిస్కౌంట్,జీరో వేస్టేజ్ ప్రత్యేక ఆఫర్ అన్నారు. ఈ ప్రత్యేక ఆఫర్లతో ఖమ్మం ప్రజలు తమ కలల డైమండ్ ఆభరణాలను మరింత సరసమైన ధరల్లో కొనుగోలు చేసుకునే అవకాశం లభించిందని వినియోగదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత, విశ్వసనీయత, అందుబాటు ధరలు, వినూత్న డిజైన్ల సమ్మేళనంగా ‘లాడియా‘ షోరూమ్ ఖమ్మం జ్యువెలరీ రంగంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.

# క్రైస్తవ మతంలోకి మారిన వారికి ఎస్సీ హోదా వర్తించదని సుప్రీంకోర్టు తీర్పుకు స్వాగతం

**ఎస్సీ హక్కుల పోరాట సంఘం.**

**కరీంనగర్ టౌన్ మే 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఎస్సీ కులాల నుంచి క్రైస్తవ మతంలోకి మారిన వారికి ఎస్సీ హోదా, ఎస్సీ రిజర్వేషన్లు అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం వర్తించవని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు ఎస్సీ హక్కుల పోరాట సంఘం రాష్ట్ర నాయకులు తెలిపారు. శనివారం కరీంనగర్‌లో ఎస్సీ హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మారేడు మోహన్, రాష్ట్ర నేతలు డాక్టర్ వంశ తిలక్, దొంతు మల్ల రాంబాబు, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, కన్నం శంకర్ తదితరులు పాల్గొన్నారు. సభకు దావు సంతోష్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 మరియు 1950 రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం క్రైస్తవ మతంలోకి మారిన ఎస్సీలకు ఎస్సీ హోదా వర్తించదని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తాజా తీర్పును అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు మతం మారిన వారి ఎస్సీ రిజర్వేషన్ ధ్రువపత్రాలను రద్దు చేసి, సంబంధిత



రిజర్వేషన్ వర్గాల్లో గుర్తించాలని డిమాండ్ చేశారు. మతం మారినప్పటికీ ఎస్సీ హోదాను కొనసాగిస్తూ రిజర్వేషన్లను పొందుతున్న వారిపై విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే దళిత క్రైస్తవుల పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంఘాల అంశంపై కూడా సమగ్ర విచారణ చేపట్టాలని ప్రభుత్వాలను కోరారు. మతం మారిన వారిని గుర్తించే వ్యవస్థలో లోపాలు ఉన్నాయని, దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు న్యాయ వ్యవస్థ స్పష్టమైన విధివిధానాలు రూపొందించాలని నాయకులు అభిప్రాయపడ్డారు. నిజమైన దళితుల హక్కులు, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం అవసరమైన చట్టపరమైన మార్పులు తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.

# ఆపదలో ఉన్నవారికి ఆశాకిరణం 'టిఆర్ఆర్'

**టిఆర్ఆర్ ఆర్థో ఆక్సిడెంట్ కేర్ ఆసుపత్రి అధినేత, ప్రముఖ వైద్యులు డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్**

**కాలు తొలగించే స్థితి నుంచి నడిపించే స్థాయికి!**

**ఇలిజారోవ్ అద్భుతం 13 సెం.మీ. ఎముక పునర్నిర్మాణంతో లారీ డ్రైవర్‌కు పునర్జన్మ**

**ఖమ్మం ఆర్థో వైద్యంలో సరికొత్త మైలురాయి!**

**ఖమ్మం ప్రతినిధి, మే 30 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అది ఒక నిస్సహాయ స్థితి.. ప్రమాదం రూపంలో వచ్చిన మహమ్మారి ఆ కుటుంబాల ఆశలను ఛిన్నాభిన్నం చేసింది. "ఇక కాలు తీసేయక తప్పదు" అన్న చేదు నిజాన్ని విన్న ఆ బాధితుల కళ్లల్లో అంధకారం అలుముకుంది. కానీ, వారి నమ్మకానికి అండగా నిలిచింది ఖమ్మంలోని 'టీఆర్ఆర్ ఆర్థో యాక్సిడెంట్ కేర్ హాస్పిటల్'. అత్యాధునిక వైద్య సాంకేతికతకు మానవీయ కోణాన్ని జోడించి, వైకల్యపు చీకట్లను చీల్చుతూ పలువురి జీవితాల్లో నూతన కాంతులు నింపుతున్న ప్రముఖ ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ ఖమ్మం నగరంలోని టిఆర్ఆర్ ఆర్థో ఆక్సిడెంట్ కేర్ ఆసుపత్రిలో.. ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేవలం ఏడాదిన్నర క్రితం ప్రజాసేవే పరమావధిగా ప్రారంభమైన టీఆర్ఆర్ హాస్పిటల్, అతి స్వల్ప కాలంలోనే ఎన్నో క్లిష్టమైన, సవాలుతో కూడిన కేసులను విజయవంతంగా పూర్తి చేసి ఉమ్మడి జిల్లాలోనే వైద్య రంగానికి తలమానికంగా నిలుస్తుందన్నారు. అత్యాధునిక వైద్య సాంకేతికతను మానవీయ విలువలతో మేళవించిన ఈ ఆసుపత్రి, ఏడాదిన్నర కాలంలోనే మూడు వేలకుపైగా శస్త్రచికిత్సలు నిర్వహించి అనేక మంది జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. కేవలం చికిత్స చేయడమే కాదు, నిస్సహాయ స్థితిలో ఉన్న రోగులకు ధైర్యం చెప్పి, వారి కుటుంబాల్లో మళ్లీ చిరునవ్వులు పూయించడమే ఈ ఆసుపత్రి ప్రత్యేకతగా నిలిచిందన్నారు. **వైద్యుడే దేవుడై.. ప్రాణం పోసిన అద్భుత చికిత్సలు!** ఈ ఆసుపత్రి సాధించిన విజయాలు కేవలం వైద్య రికార్డులు మాత్రమే కాదు.. కుప్పకూలిన ఎన్నో కుటుంబాల కన్నీటి గాథలను తుడిచేసిన విజయకేతనాలు. లారీ డ్రైవర్ సోమేశ్వరరావు రెండు కాళ్లు తీవ్రమైన క్రష్ ఇంజరీతో, కాలు తొలగించాల్సిన అత్యంత క్లిష్ట స్థితిలో ఇక్కడికి వచ్చారు. అలాంటి స్థితిలో ఇలిజారోవ్ పద్ధతి, స్కిన్ గ్రాఫ్టింగ్ ద్వారా 13 నెలల పాటు నిరంతరం పర్యవేక్షిస్తూ, ఏకంగా 13 సెంటీమీటర్ల ఎముకను



పెంచి, అతడిని తిరిగి నడిపించి కుటుంబానికి ఆసరాగా నిలిపారు. తీవ్రమైన ప్రమాదానికి గురైన శ్రీలత అనే మహిళకు ఇలిజారోవ్ విధానంలో 12.2 సెం.మీ. ఎముకను విజయవంతంగా పెంచి అవయవాన్ని కాపాడారు. ఇలా ఇన్‌ఫెక్షన్ సమస్యలతో బాధపడుతున్న ఉదయ్‌కు 6 సెం.మీ., 130 కిలోల భారీ బరువుతో పాటు ఎన్నో ఫ్రాక్చర్లతో బాధపడుతున్న సురేష్‌కు 8 సెం.మీ. మేర ఎముక పెంపు (లింబ్ లెంగ్తెనింగ్) చేసి అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. దారుణమైన దాడికి గురై 8 ఫ్రాక్చర్లు, దవడ ఎముక విరిగి, ప్రాణాపాయ స్థితిలో వచ్చిన కురువ అనే వ్యక్తికి, అలాగే 11 ఫ్రాక్చర్లతో చేరిన ఉపాధ్యాయురాలు రాధకు దశలవారీ శస్త్రచికిత్సలు చేసి పునర్జన్మ ప్రసాదించారు. ఎన్నో ఏళ్లుగా నడవలేక నరకం చూస్తున్న ప్రమీల అనే మహిళకు 'రెండు కాళ్లకు నీ రీప్లేస్‌మెంట్' చేసి తిరిగి నడిపించారు. ఈ విజయాలన్నీ కేవలం ఒక్కరి శ్రమ వల్ల సాధ్యమైనవి కావు. రోగి ప్రాణం కాపాడటమే లక్ష్యంగా అహర్నిశలు శ్రమించిన మా ఆసుపత్రి వైద్యులు, అనస్థీషియా బృందం, నర్సింగ్ సిబ్బంది, ఫిజియోథెరపిస్టులు, టెక్నీషియన్లు, హౌస్‌కీపింగ్, సెక్యూరిటీ సిబ్బంది వరకు ప్రతి ఒక్కరి అంకితభావం, సమిష్టి కృషి వల్లే ఈ అద్భుతాలు సాధ్యమయ్యాయి. తమపై నమ్మకంతో ప్రాణాలను చేతుల్లో పెట్టిన రోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆస్పత్రి ప్రారంభం నుండే అందులు, వికలాంగులు, 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఉచిత వైద్యాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే మానవీయ విలువలతో, అత్యాధునిక వైద్య సాంకేతికతను సామాన్యుడికి సైతం అందుబాటు ధరల్లో అందిస్తూ.. లాభాపేక్ష లేకుండా సర్వీస్ మోటోగా మరిన్ని సేవలందించడమే టీఆర్ఆర్ హాస్పిటల్ లక్ష్యమని ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

# ఖమ్మం ఆరోగ్య సంరక్షకులకు ఘన సన్మానం


**● నగర పరిశుభ్రతకు నిలువెత్తు ప్రతిరూపాలు మున్సిపల్ కార్మికులు ● బక్రీద్ వేళ అహర్నిశలు శ్రమించిన పారిశుద్ధ్య సిబ్బందికి రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ● ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సేవలందిస్తున్న కార్మికుల త్యాగాలకు అభినందనలు**



**ఖమ్మం ప్రతినిధి, మే 30 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పట్టణ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రమైన వాతావరణం వెనుక కనిపించని నిజమైన హీరోలు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులేనని మరోసారి రుజువైంది. బక్రీద్ పండుగ సందర్భంగా ఖమ్మం నగరంలోని గాంధీచౌక్ ఈద్గా, ఖాభారస్థాన్ పరిసర ప్రాంతాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచేందుకు గత వారం రోజులుగా అహర్నిశలు శ్రమించిన మున్సిపల్ కార్మికులు, జవాన్లు, సిబ్బందిని రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఘనంగా సన్మానించారు. శనివారం గాంధీచౌక్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పారిశుద్ధ్య సిబ్బందికి శాలువాలు కప్పి, వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పండుగ సమయంలో వేలాది మంది ప్రజలు తరలివచ్చే ప్రాంతాల్లో ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా, పరిశుభ్రతకు భంగం కలగకుండా వారు చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రజలు సుఖశాంతులతో జీవించాలంటే నగరం పరిశుభ్రంగా ఉండాలని, నగరం పరిశుభ్రంగా ఉండాలంటే మున్సిపల్ కార్మికుల శ్రమ అమూల్యమని సాదిక్ అలీ అన్నారు. మండుటెండలు, వర్షాలు, పండుగలు, ప్రత్యేక సందర్భాలు అనే తేడా లేకుండా ప్రజల ఆరోగ్య రక్షణ కోసం నిరంతరం కష్టపడుతున్న పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి నిజమైన సేవకులని కొనియాడారు. ఈ సందర్భంగా 20 సంవత్సరాలుగా విశిష్ట సేవలందిస్తున్న సీనియర్ మున్సిపల్ కార్మికుడు పాపారావుతో పాటు సతీష్, వెంకన్న, గురుస్వామి, కృష్ణ, చిన్నప్ప, శ్రీనివాస్, ఉపేందర్ తదితర సిబ్బందిని ప్రత్యేకంగా సన్మానించారు. వారి సేవలు ఖమ్మం పట్టణ ప్రజల ఆరోగ్య భద్రతతో ముడిపడి ఉన్నాయని, సమాజం వారి కృషిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. పరిశుభ్రమైన ఖమ్మం కోసం నిత్యం చెమటోడ్చే ఈ కార్మికుల సేవలు కేవలం విధి నిర్వహణ మాత్రమే కాదు.. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే మహోన్నత సామాజిక బాధ్యత అని అభిప్రాయపడ్డారు. మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, ఇంజినీరింగ్ విభాగ అధికారుల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు డాక్టర్ నసీరుద్దీన్, నబి, గౌస్, ఆరిఫ్, జబ్బర్, అల్లా బకాష్ తదితరులు పాల్గొన్నారు.

# గణిత మేధావి బి.వి. రామారావు కన్నుమూత

**● ఉత్తమ అధ్యాపకుడి మృతి విద్యారంగానికి తీరనిలోటు**





**ఖమ్మం ప్రతినిధి, మే 30 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గణితశాస్త్రాన్ని కేవలం ఒక పాఠ్యాంశంగా కాకుండా జీవితాన్ని తీర్చిదిద్దే సాధనంగా భావించి వేలాది మంది విద్యార్థుల్లో విజ్ఞాన దీప్తిని వెలిగించిన ప్రముఖ గణిత అధ్యాపకులు బి.వి. రామారావు శనివారం సాయంత్రం కన్నుమూశారు. ఉత్తమ ఉపాధ్యాయుని మృతి విద్యారంగానికి తీరని లోటని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్షుడు ఎం. సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు ఒక ప్రకటనలో తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలోని నెహ్రూ నగర్‌లోని తన స్వగృహంలో ఆయన అకస్మాత్తుగా తుదిశ్వాస విడవడం విద్యావేత్తలు, పూర్వ విద్యార్థులు, మేధావులను తీవ్ర విషాదంలో ముంచెత్తిందన్నారు. 85 ఏళ్ల వయస్సులోనూ గణితంపై ఆయనకున్న ఆసక్తి ఏమాత్రం తగ్గలేదన్నారు. ఇంటికే పరిమితమైనప్పటికీ ప్రతిరోజూ లెక్కలు, గణిత పజిల్స్, పరిశోధనాత్మక అంశాలపై అధ్యయనం చేస్తూ తన మేధస్సును పదునుగా ఉంచుకున్నారన్నారు. జీవితాంతం విద్యార్థి మనస్తత్వంతో గణిత రహస్యాలను అన్వేషిస్తూ గడిపిన ఆయన మరణం విద్యారంగానికి తీరని లోటుగా భావిస్తున్నారు. ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకునిగా సేవలందించిన రామారావు, అనంతరం ఎక్సలెంట్ కళాశాల ద్వారా జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గణిత అధ్యాపకుడిగా విశేష గుర్తింపు పొందారు. క్లిష్టమైన గణిత సూత్రాలను సైతం సులభంగా అర్థమయ్యేలా బోధించే ఆయన ప్రత్యేక శైలి వేలాది మంది విద్యార్థుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఆయన వద్ద విద్యనభ్యసించిన లక్షలాది మంది విద్యార్థులు ప్రస్తుతం దేశ విదేశాల్లో వివిధ ఉన్నత స్థానాల్లో స్థిరపడి ఉండటం ఆయన బోధనా ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తోంది. గణితంపై భయాన్ని తొలగించి, ఆత్మవిశ్వాసాన్ని నింపిన గురువుగా ఆయనను శిష్యులు ఈరోజు స్మరించుకుంటున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించిన గొప్ప గురువును కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. బి.వి. రామారావు అంత్యక్రియలు ఆదివారం ఉదయం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గణితాన్ని ప్రేమించిన ఒక మహోన్నత ఉపాధ్యాయుడు భౌతికంగా దూరమైనప్పటికీ, ఆయన బోధించిన విజ్ఞానం, విలువలు, స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పలువురు పూర్వ విద్యార్థులు భావోద్వేగంతో నివాళులర్పించారు.

# ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి ప్రాణం

**ప్రతి ఓటును కాపాడుకోవడం అందరి బాధ్యత**

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు**

**ఓటు హక్కు పరిరక్షణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**కుల గణన ద్వారానే బీసీలకు సామాజిక న్యాయం**

**మహమ్మద్ జావేద్ కుటుంబానికి అండగా నిలవాలని పిలుపు**



**ఖమ్మం ప్రతినిధి, మే 30 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అయిన ఓటు హక్కును పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు విహెచ్ (వి. హనుమంతరావు) పేర్కొన్నారు. శనివారం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించాలంటే జనగణన, కుల గణన పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. కులాల వారీగా గణన జరిగితేనే బీసీల వాస్తవ జనాభా వెలుగులోకి వచ్చి వారికి తగిన రాజకీయ, సామాజిక, ఆర్థిక అవకాశాలు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన కుల గణన ద్వారా రాష్ట్రంలో బీసీల జనాభా 56 శాతం ఉందని వెల్లడైందని గుర్తుచేశారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల హక్కులు కోల్పోయే పరిస్థితులు తలెత్తకూడదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సంచార జాతులు, వలస కార్మికులు, వెనుకబడిన వర్గాలు, లంబాడీలు సహా ప్రతి వర్గానికి చెందిన ఓటు విలువైనదేనని, వారి ఓటు హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ శ్రేణులు బూత్ స్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజల్లో చాటిచెప్పేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీలకు రాజ్యాధికారంలో సముచిత భాగస్వామ్యం కల్పించడమే ఆయన లక్ష్యమన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరగాలని, ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం మరింత బలపడేలా చర్యలు అవసరమని విహెచ్ అభిప్రాయపడ్డారు. ప్రతి ఓటు వెనుక ఒక కుటుంబం ఆశ, ఒక పౌరుడి హక్కు, ఒక సమాజం భవిష్యత్తు దాగి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇటీవల మరణించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ జావేద్ సేవలను స్మరించుకుంటూ ఆయన కుటుంబానికి పార్టీ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. జావేద్ 40వ రోజు కార్యక్రమానికి పలువురు రాష్ట్ర, జాతీయ నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. జావేద్ కుటుంబానికి ప్రభుత్వం తగిన న్యాయం చేసి భరోసా కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కొత్తా సీతారాములు, నగర ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు నరాల నరేష్ నాయుడు, నగర ఓబీసీ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు మతీన్ భాయ్, షేక్ అబ్దుల్ రషీద్, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

# హలో ఉద్యమకారుడా చలో బషీర్బాగ్: జోగు అంజన్న ఉద్యమకారుల ఫోరం




**రామన్నపేట మే 30 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నేడు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మధ్యాహ్నం ఒకటి నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరగబోయే ఉద్యమకారుల ప్రతినిధుల సదస్సు ను రాష్ట్రంలోని మండల కమిటీ లు జిల్లా కమిటీ లు రాష్ట్ర కమిటీల పదవులలో ఉన్న ఉద్యమ ముఖ్య నాయకులు మహిళ నాయకురాలు తొలి దశ మలిదశ ఉద్యమకారులు కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా కేకే కమిటీ సభ్యులు పాల్గొని ప్రసంగిస్తారని అదేవిధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కేకే కమిటీ ప్రకటించినందుకుగాను స్వాగతిస్తూ కృతజ్ఞతా భావంతో ఈ సభను నిర్వహిస్తున్నట్లు మరియు మా యొక్క డిమాండ్లు 12 వేల కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ బస్సులలో ట్రైన్లలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు జారీ చేయాలని 250 గజాల ఇంటి స్థలంలో ఇంటిని నిర్మించి ఇవ్వాలని ప్రతినెల 25 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఉద్యమ కాలంలో మరణించిన వారి కుటుంబాలను వికలాంగులైన వారిని ఈ ప్రభుత్వం ఆదుకోవాలని అర్హులైన ప్రతి ఉద్యమకారున్ని గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలని ఈ రాష్ట్రంలో ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఇకనైనా కేకే కమిటీతో కాలయాపన చేయకుండా త్వరగా ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న ఒక పత్రిక ప్రకటన తెలియజేశారు.

